


RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ శనివారం 24-08-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 223 పేజీలు : 4 వెల : రూ 2-00

PUBLISHED : NIZAMABAD SATURDAY 24 AUGUST 2024 EDITOR : BYAGAL SRINIVAS VOLUME : 06 ISSUE : 223 PAGES : 4 Rs : 2.00

## తెలంగాణ అగ్నికణం షోయబుల్లాఖాన్

మేడ్చల్ ఆగస్టు 23, నిజాం నిరంకుశ పాలనలో ఖాసీం రాజ్వీచే హత్యకు గురైన జర్నలిస్ట్ షోయబుల్లా ఖాన్ కి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ నివాళులు అర్పించారు. ఘట్కేసర్ పోచారంలోనీ సింగపూర్ టౌన్ షిప్ లో నివాసముంటున్న వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈటల మాట్లాడుతూ తెలంగాణ అగ్నికణం షోయబుల్లాఖాన్. తెలంగాణ మట్టిబిడ్డ,రేషం గల్లబిడ్డ. అణచివేతకు, దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడిన బిడ్డ. దేశమే గర్వించదగ్గ గొప్ప మహనీయుడు షోయబుల్లాఖాన్.అతి చిన్న వయసులోనే అరాచకాలను ఎదిరించాడు. తనకున్న మేధోశక్తితో కలాన్ని పట్టి ప్రజల పక్షాన నిలిచారు. ప్రజాఉద్యమాలకు స్పూర్తిని ఇచ్చిన బిడ్డ షోయబుల్లాఖాన్. ఖాసింరిజ్వి అతి దుర్మార్గంగా కిరాతకంగా షోయబుల్లా ఖాన్ ను హత్య చేశాడు. ఆయన చనిపోయే ముందు కూడా నేను చనిపోవచ్చు

# ఉక్రెయిన్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి ప్రధాని మోదీ నివాళులు..



న్యూఢిల్లీ: భారత ప్రధాని నరేంద్రమోదీ ఉక్రెయిన్ లో పర్యటిస్తున్నారు. ఒక రోజు పర్యటన నిమిత్తం ఆయన ఇవాళఉదయం ఉక్రెయిన్‌కు చేరుకున్నారు. రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య సుదీర్ఘకాలంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాని ఉక్రెయిన్ పర్యటనకు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జలెన్‌స్కీ తో సమావేశంలో ప్రధాని మోదీ ఏం మాట్లాడుతారనే దానిపై ప్రస్తుతం సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. ఉదయం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌కు చేరుకున్న ప్రధాని నరేంద్రమోదీకి అక్కడి భారత సంతతి పౌరులు ఘన స్వాగతం పలికారు. మువ్వన్నెల జెండాలను ప్రదర్శిస్తూ ప్రధానితో కరచాలనం చేసేందుకు పోటీపడ్డారు.ఆ తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రధానికి స్వాగతం పలికారు. అనంతరం రష్యాతో యుద్ధంలో దేశం కోసం ప్రాణాలు పోగొట్టుకున్న చిన్నారుల గౌరవార్థం నిర్మించిన డాక్యుమెంటరీని జెలన్‌స్కీతో కలిసి ప్రధాని వీక్షించారు. ఆ తర్వాత ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి ప్రధాని నివాళులు అర్పించారు. పూలు చల్లి పుష్పాంజలి ఘటించారు.కాగా, ఈ సాయంత్రం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని భేటీ కానున్నారు. ఇరుదేశాల ద్వైపాక్షిక అంశాలతోపాటు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయం కూడా వారి సమావేశం లో చర్చకు వచ్చే అవకాశం ఉన్నది.

# ఏఐసీసీ అగ్రనేతలతో సీఎం రేవంత్ భేటీ..



న్యూఢిల్లీ, ఆగస్టు 23: ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. శుక్రవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్‌తో తెలంగాణ పీసీసీ ప్రెసిడెంట్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. నూతన పీసీసీ ఎంపిక, క్యాబినెట్ విస్తరణ, వరంగల్లో సభ నిర్వహించే అంశాలపై రాహుల్ గాంధీతో నేతల చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.ఎస్సీ ,ఎస్టీ ,బీసీ సామాజిక

### టీపీసీసీ ఎవరో మరి?

వర్గానికి చెందిన నేతల్లో ఒకరికి పీసీసీ పదవి దక్కే అవకాశం ఉంది. అలాగే క్యాబినెట్ విస్తరణలో పలు సామాజిక వర్గాలను తీసుకునే అంశంపైనా చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ నెలలోనే వరంగలలో సభ పెట్టే యోచనలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సభకు రాహుల్ గాంధీ రావాలని నేతలు కోరనున్నారు.కాగా.. సీఎం దక్షిణ తెలంగాణకి చెందిన వ్యక్తి కావడంతో ఉత్తర తెలంగాణ నేతకి పీసీసీ చీఫ్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని సమాచారం. సీఎం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలకే పీసీసీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల నుంచి ఒక్కో పేరుతో షార్ట్ లిస్ట్ సిద్ధం చేసినట్టు సమాచారం. ఎస్సీ సామాజికవర్గం నుంచి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్.. ఎస్టీ సామాజిక వర్గం నుంచి బలరాం నాయక్.. బీసీ సామాజిక వర్గం నుంచి మధు యాష్కీ పీసీసీ చీఫ్ రేసులోకి వచ్చారు. మరి వీరిలో ఎవరికి పదవి దక్కుతుందో చూడాలి. దాదాపుగా నేడు అధిష్టానం ఖరారు చేస్తుందని అంతా భావిస్తున్నారు.అలాగే కేబినెట్ విస్తరణపై కూడా అధిష్టానంతో చర్చిస్తున్న నేపథ్యంలో... తాజాగా మంత్రి మండలిలోకి మరో నలుగురిని తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మంత్రి పదవులను ఆశిస్తున్న వారి లిస్ట్ అయితే చాలా పెద్దగానే ఉంది. మంత్రి పదవులను ఆశిస్తున్న వారిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, శ్రీహరి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బాలునాయక్, రామచంద్రనాయక్ తదితరులున్నారు.

# రైతులను రెచ్చగొట్టి ధర్నాలు

**కొత్త ప్రభుత్వానికి చిప్ప చేతికిచ్చిన బిఆర్ఎస్**
**అరమ కట్టడాలకు గత ప్రభుత్వందే బాధ్యత**
**ఎమ్మెల్సీ కోదండరాం ఘాటు విమర్శలు**



హైదరాబాద్,ఆగస్ట్23: రైతులను కొందరు రెచ్చగొట్టి ధర్నాలు చేయిస్తున్నారని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో కోదండరాం మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త ప్రభుత్వానికి చిప్ప చేతిలో పెట్టి పోయిందని విమర్శించారు. రుణమాఫీ చాలామందికి అయిందని... కొన్ని టెక్నికల్ ఇబ్బందులతో కొందరికి రుణమాఫీ కాలేదని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న కట్టడాలకు గత ప్రభుత్వం పర్మిషన్ ఎందుకు ఇచ్చారంటే బీఆర్ఎస్ నాయకుల వద్ద సమాధానం లేదని అన్నారు. హైడ్రా విషయంలో తమకి మినహాయింపు ఇవ్వమని బీఆర్ఎస్ నేతలు కోరడం విచిత్రంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం చెరువులను నాశనం చేసిందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించలేదని అన్నారు. తనకు ఎమ్మెల్సీ రావడం ఉద్యమకారులకు ఇచ్చిన గుర్తింపుగా చూస్తున్నారని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ ఒక పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదని చెప్పారు. రాజీవ్ విగ్రహం విషయంలో కత్తులు దుయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదు? అని ప్రశ్నించారు. తెలంగాణ మేధావులు, ఉద్యమకారులు అని బయటకి వచ్చేవాళ్లు నిష్పక్షపాతంగా ఉండాలని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం పెడుతామని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. తాత్సారం చేయకుండా ఏకకాలంలో రుణమాఫీ చేయడం మంచి నిర్ణయమని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీ చేస్తే అభ్యతరం ఉండదన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే అభ్యంతరమా? అని అన్నారు. తెలంగాణలోనే రైతులకు ఇచ్చే రుణాలు తక్కువే అని చెప్పారు.


# నేపాల్‌లో నదిలోకి దూసుకెళ్లిన బస్సు

**14మంది భారతీయ పర్యాటకుల మృతి**

ఖాట్మండ్,ఆగస్ట్23(ఆర్ఎన్ఎ): నేపాల్‌లో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారత పర్యటకులు ప్రయాణిస్తున్న ఓ బస్సు నదిలోకి దూసుకెళ్లింది. తనాహున్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులున్నారు. వీరంతా భారతీయులే. వీరిలో 14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నంబరు ప్లేట్‌తో ఉన్న ఓ ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్ లోని పొఖారా నుంచి కాఠ్‌మాండూ వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కొండల ప్రాంతంలో అదుపు తప్పి మర్స్యాంగ్డి నదిలో పడిపోయింది. ఈ సమాచారమందుకున్న ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల్లో ఇప్పటివరకు 16 మందిని కాపాడగా.. మరో 14 మంది మృతదేహాలను గుర్తించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ రిలీఫ్ కమిషనర్ స్పందించారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జూన్‌లోనూ నేపాల్ లో ఇలాంటి దుర్ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో రెండు బస్సులు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో ఏడుగురు భారతీయులు సహా 60 మందికి పైగా ప్రయాణికులు గల్లంతయ్యారు.


# రైతులు, జర్నలిస్టులపై దాడులు.. డీజీపీకి ఫిర్యాదు చేసిన కేటీఆర్

హైదరాబాద్ : రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో డీజీపీ జితేందర్‌ను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మధ్యాహ్నం కలిశారు. తుంగతుర్తి రైతులపై, నిన్న సీఎం రేవంత్ సొంతూరు కొండారెడ్డిపల్లిలో జర్నలిస్టులపై జరిగిన దాడులపై డీజీపీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫిర్యాదు చేశారు. దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, ముఠా గోపాల్, మాగంటి గోపీనాథ్, కాలేరు వెంకటేశ్‌తో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు ఉన్నారు.నిన్న కొండారెడ్డిపల్లిలో రుణమాఫీ కవరేజ్ కోసం వెళ్లిన మహిళా జర్నలిస్ట్‌లపై దాడి జరిగిన విషయం విదితమే. దోషులను గుర్తించి చట్టపరంగా



తగిన చర్యలు తీసుకోవాలని మహిళా జర్నలిస్టులు కూడా డీజీపీని కలిసి వినతి పత్రం అందజేశారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటున్న రుణమాఫీపై రైతుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొండారెడ్డిపల్లి వెళ్లిన మహిళా జర్నలిస్టులపై పట్టపగలే దాడి జరిగింది.కాంగ్రెస్‌కు చెందిన దాదాపు 150 మంది వారిని చుట్టుముట్టి అసభ్యంగా ప్రవర్తించారు. ఇక్కడ మీకేం పని అంటూ దౌర్జన్యానికి దిగారు. వారు రికార్డు చేసిన దృశ్యాలు బయటకు రాకుండా మెమొరీ కార్డులు లాక్కున్నారు. పట్టపగలు సినిమాల్లోని వీధి గూండాలను ్ స్టేషన్‌లోనే ఒక వ్యక్తి.. జర్నలిస్టుల్లో ఒకరిపై దాడికి యత్నించాడు. అయినా పోలీసులు చోద్యం చూశారు. దీంతో బాధిత జర్నలిస్టులు శుక్రవారం డీజీపీని కలిసి పరిస్థితిని వివరించారు.

# మూగజీవాల సంరక్షణలో ప్రభుత్వం నిర్లక్ష్యం



**పశువులకు వ్యాధులు సోకితే సరైన చర్యలు లేవు**
**సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ**

హైదరాబాద్,ఆగస్ట్23(ఆర్ఎన్ఎ): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు లేఖ రాశారు. వ్యవసాయంలో దన్నుగా నిలుస్తూ, పాడిసంపదతో అదనపు ఆదాయాన్ని సమకూర్చే మూగజీవాల సంరక్షణపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం శోచనీయమని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ... పశుసంవర్ధక శాఖ కూడా సీఎం వద్దే ఉన్నప్పటికీ మూగజీవాల మౌనరోదనను మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు వ్యాధులు సోకితే తగిన వైద్యం అందించేందుకు ప్రభుత్వ పశువైద్యశాలల్లో మందులు లేని దుస్థితి నెలకొందని అన్నారు. ఎమ్జంగ÷న్సీ మందులు సహా పెయిన్ కిల్లర్స్, విటమిన్స్, యాంటీ బయాటిక్స్ వంటి అన్ని రకాల మందుల సరఫరా 9 నెలలుగా నిలిచిపోయిందని అన్నారు. పాలిచ్చే జీవులకు పొదుగు వాపు, గాలి కుంటు వ్యాధులు సోకితే ఒక్కో మూగ జీవిపై పాడి రైతులు రెండు వేల దాకా ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. ఇది వారికి అదనపు ఆర్థిక భారమవుతుందని చెప్పారు. మూగజీవాల్లో అంతర పరాన్న జీవులను నివారించేందుకు మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయాల్సి ఉంటుందని చెప్పారు. 9 నెలల నుంచి నట్టల నివారణ మందులు సరఫరా చేయకపోవడంతో కాలేయం, జీర్ణాశయం, చిన్నపేగు భాగాల్లో పరాన్న జీవులు చేరి రక్తహీనతకు గురి చేస్తున్నాయని అన్నారు. రోగ నిరోధకశక్తి తగ్గి మూగజీవాలు బలహీనంగా మారుతున్నాయన్నారు. వ్యాధుల బారిన పడ్డ జీవులు ఆస్పత్రుల్లో మందుల కొరత కారణంగా సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు వాహన ఉద్యోగులు సకాలంలో వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు.కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం మూగజీవుల సంరక్షణపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తుందన్నారు. నిర్లక్ష్యం వీడి తగిన చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు కోరారు.మూగజీవాల్లో అంతర పరాన్న జీవులను నివారించేందుకు మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయాల్సి ఉంటుంది. 9 నెలల నుంచి నట్టల నివారణ మందులు సరఫరా చేయకపోవడంతో కాలేయం, జీర్ణాశయం, చిన్నపేగు భాగాల్లో పరాన్న జీవులు చేరి రక్తహీనతకు గురి చేస్తున్నాయి. దీంతో రోగ నిరోధకశక్తి తగ్గి మూగజీవాలు బలహీనంగా మారుతున్నాయి. దీంతో వ్యాధుల బారిన పడ్డ జీవులు ఆసుపత్రుల్లో మందుల కొరత కారణంగా సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయి. పశువైద్యశాలల్లో మందులు లేకపోవడంతో మూగజీవాలకు చికిత్స అందించలేక పోతున్నామని, తప్పనిసరి పరిస్థితిలో మందుల చిట్టీ రాసి బయట కొనుగోలు చేసుకోవాలని సూచిస్తున్నట్లు వెటర్నరీ డాక్టర్లు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యం పాలైన మూగజీవాల వద్దకే వైద్య సిబ్బంది వచ్చి తక్షణ చికిత్స అందించేందుకు గాను 1962 నెంబర్ తో పశువైద్య సంచార వాహనాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది. దీనిపై ప్రశంసలు కురిపించిన కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని సూచించింది. అంతటి గొప్ప కార్యక్రమ నిర్వహణను మీ ప్రభుత్వం గాలికి వదిలేసింది. సంచార వాహనాల్లో మందుల కొరత కారణంగా అత్యవసర పరిస్థితుల్లో మూగజీవుల ప్రాణాలు కాపాడాలనే సదాశయం నీరుగారిపోతున్నది. మరోవైపు వాహన ఉద్యోగులు సకాలంలో వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు మీరు గాని, ఉన్నతాధికారులు గానీ ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం మూగజీవుల సంరక్షణ పట్ల మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధిని నిరూపిస్తున్నది.

# కోల్‌కతా హత్యాచార ఘటనతో భయం

**హాస్టళ్లు వదిలి వెళ్లడంలో ఆస్పత్రి ఖాళీ**

కోల్‌కతా,ఆగస్ట్23: కోల్‌కతా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో హత్యాచార ఘటన అనంతరం విద్యార్థులు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నట్లుగా సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనకు ముందు క్యాంపస్ హాస్టళ్లలో 160మంది మహిళా జూనియర్ డాక్టర్లు ఉండేవారని, ప్రస్తుతం 17మంది మాత్రమే ఉన్నారని విద్యార్థులు పేర్కొన్నారు. దీంతో ఆసుపత్రిలోని నర్సింగ్ హాస్టళ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఆగస్టు 9 తర్వాత చాలామంది క్యాంపస్ నుంచి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. అర్ధరాత్రి దుండగులు ఆసుపత్రిపై దాడి చేసిన తర్వాత భయంతో మిగిలినవారు కూడా క్యాంపస్‌ను వదిలివెళ్లారు. ప్రస్తుతం 17మందిమి మాత్రమే ఉన్నాం.. మాకూ భయంగా ఉన్నా.. తప్పనిసరి పరిస్థితుల్లో ఇక్కడే ఉండాల్సివస్తోంది. నైట్ డ్యూటీ చేస్తున్న సమయంలో ఒంటరిగా ఉన్నప్పుడు అభద్రతగా అనిపిస్తోందని అంటూ విద్యార్థులు వాపోతున్నారు. కాలేజీ ఆసుపత్రిలో దాదాపు 700 మంది వైద్యులు ఉండగా ప్రస్తుతం 110 మంది మాత్రమే విధుల్లో ఉన్నారని, వారిలో 40మంది మహిళా డాక్టర్లు ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. హత్యాచార ఘటన అనంతరం కేసుపై దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఆగస్టు 14వ తేదీన కొందరు విధ్వంసకారులు కర్రలు, ఇటుకలు, రాడ్లతో ఆసుపత్రి ఆవరణలోకి దూసుకొచ్చి దాడులు చేశారు. అత్యవసర గది, నర్సింగ్ స్టేషన్, మందుల దుకాణం, ఔట్ పేషంట్ విభాగాలతో (ఓపీడీ)పాటు సీసీ టీవీలను ధ్వంసం చేశారు. ఘటన జరిగిన సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని ఆ సమయంలో అక్కడే నిరసన తెలియజేస్తున్న వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు ఆరోపించారు.

# సంపాదకీయం

శనివారం 24-08-2024

## అప్పుల్లోకి నెడుతున్న ఉచిత పథకాలు !

రుణమాఫీపై రచ్చ నడుస్తోంది. ఉచిత బస్సు పథకంపైనా విమర్శలు వస్తున్నాయి. ఆధునికంగాఅభివృద్ది చెందుతున్న ఈ కాలంలోనూ ఇంకా ఉచిత పథకాలతో ఓటు బ్యాంక్‌ను రూపొందించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చేసినప్పటికీ తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్ మట్టి కరిచారు. ప్రజలు తాత్కాలిక తాయిలాలకు ఓటేయరని ఈ రెండు రాష్ట్రాల్లో ఫలితాలు నిరూపించాయి. అయినా ఇంకా వీటిచుట్టే పాలకులు తిరుగుతున్నారు. తాజాగా దళితబధు అమలు చేయాలంటూ కొందరు ప్రజాభవన్ ముట్టడికి యత్నించారు. రైతు రుణమాఫీపై రాష్ట్రవ్యాప్తంగా బిఆర్‌ఎస్ గురువారం ఆందోళనలకు దిగింది. ఇలా తమ థకాలను అమలు చేయాలని రెచ్చగొట్టేలా చేస్తున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాంటి ప్రయత్నాల్లోనే ఉన్నారు. ఇక్కడ బిఆర్‌ఎస్, ఎపిలో వైకాపా ఒకే రకమైన రాజకీయంతో సాగుతున్నారు. నిజానికి ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని ప్రశ్నించడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోవడం ఖాయం. ఇప్పటికే తెలంగాణ, ఎపిల్లో ఇలాంటి దుస్థితి నెలకొంది. కోలుకోలేని విధంగా రెండు తెలుగు రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. బిసిలకు లక్షరూపాయల పథకం, దళితబందు పేరుతో పదిలక్షల పందేరం అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకుని రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా అప్పుల్లో కూరుకునేలా చేశారు. దీనికి ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ది కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ది అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయ పడినందున మనం అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఢిల్లీ, కర్నాటకలో ఇలా హామీలు గుప్పించి అధికారం పొందారు. కానీ ఇదే సందర్భంలో అభివృద్ది పూర్తిగా ఆగిపోయింది. ప్రజలే ఈ విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. అలా వచ్చిన సూచనలను పార్లమెంటు ముందు పెడితే అక్కడ చర్చించి అయినా చట్టం చేస్తారేమోనని భావించాలి. ఇలాంటి విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదని గతేడాదిగా చూస్తున్నాం. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు గుర్తించి వారిని పైకి తీసుకుని రావడంలో తప్పు లేదు. చిన్నచిన్న పరికరాల లాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించ కూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్దతకు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం.

## బహుజనుల కోసం నూతన జాతీయ పొలిటికల్ పార్టీ నీ ఏర్పాటు చేయనున్న అబ్బగోని అశోక్ గౌడ్



బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 23 ( లోకంతీరు )బీసీల కోసం బీసీల పొలిటికల్ పార్టీ ఆవశ్యకత ఎంతైనా ఉందని బహుజనుల కోసం జాతీయ లో పార్టీని ఏర్పాటు చేస్తున్నట్టు అబ్బగోని అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.బీసీలకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని మరియు బీసీలు విద్యా ఉద్యోగ రాజకీయపరంగా పూర్తిగా వెనుకబడి ఉన్నారని అశోక్ గౌడ్ తెలియజేశారుఎన్ని ప్రభుత్వాలు మారినా బీసీల తలరాతలు మారట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చారని, ఈ డెమోక్రటిక్ కంట్రీలో స్వేచ్ఛను కల్పించారని ఆయన తెలియజేశారు.సావిత్రిబాయి, జ్యోతి బాపు పూలే ఆశయాలను కొనసాగించడానికి ఈ యొక్క పార్టీని ప్రారంభిస్తున్నామని అబ్బ గోని అశోక్ గౌడ్ తెలియజేశారు.తెలంగాణ లోపార్టీ నిర్మించడానికి ముఖ్య కారణం:-ప్రస్తుతం ఉన్నటువంటి అగ్రవర్ణ రాజకీయ పార్టీలలో బీసీలకు సరైన స్థానం లేక పోవడం..గద్ద కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో ఒక బీసీ నాయకుడు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని తెలియజేశారు.ప్రభుత్వాలు మారిన పార్టీలు వేరైనా వారి పరిపాలన ఏజెండా మాత్రం ఒకటే.బీసీలను బానిసలు చేసుకోని అగ్రవర్ణ పార్టీలు రాజ్యాధికారం కొనసాగిస్తున్నాయి.దీన్ని తీవ్రంగా ఖండిస్తూ దేశంలోనే అత్యంత జనాభా కలిగినటువంటి 70 శాతం బీసీలకు రాజ్యాధికారం రావడం లేదు.దీనికోసం అనేక బిసి సంఘాలు ఉన్నప్పటికీఅనేక రకాలుగా ఉద్యమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వాలలో చలనం కలవడం లేదు.దానికి నిదర్శనం సరైనటువంటి బీసీల పొలిటికల్ పార్టీలు లేకపోవడం..బీసీల యొక్క పార్టీ ఉండడంవల్ల పూర్తిగా న్యాయం జరుగుతుందని అందువల్ల ఈ యొక్క నిర్ణయాన్ని తీసుకున్నట్టు అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు.మా పార్టీ యొక్క సిద్ధాంతంజనాభా తమాషా ప్రకారం బీసీలకు రావలసిన వాటా ప్రకారం కులగణన జరిపించాలని డిమాండ్. బీసీల పైన ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి అటు కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం పట్ల అబ్బగొని అశోక్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కామారెడ్డి డెకరేషన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన మాట ఇంతవరకు నెరవేర్చకపోవడం పట్ల దాన్ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం..ఎస్సీ ,ఎస్టీ ,బీసీలు 90% పైగా ఉన్న ఈ దేశంలో మరియు రాష్ట్రంలో బహుజనులు ఇంకా బానిసలు గానే ఉండే పరిస్థితి నెలకొంది.కేవలం 10 శాతం లేనటువంటి అగ్రవర్ణాలు ఈరోజు కేంద్రాన్ని, రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాయి.రోజురోజుకు నిరుద్యోగ సమస్య పెరిగిపోతుంది, బీసీ కార్మికులు చేసుకునే జీవనం సాగిస్తున్నారు .వారికి సరైన ప్రోత్సాహం మరియు జీవనాధారం లేకుండా ఆర్థిక సమస్యలతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అదేవిధంగా బీసీ కార్మికుల పిల్లలు కూడా చివరకు చదువుకోలేని పరిస్థితిలో ఉన్నారు .వాళ్లు కూడా కులవృత్తులు లేదా ఏదో కార్మికులుగా పనిచేసుకునే పరిస్థితి ఏర్పడింది అని అబ్బ గోని అశోక్ గౌడ్ సందర్భంగా తెలియజేశారు.తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వ్యవస్థాపకులు మేకపోతుల నరేందర్ గౌడ్ గారు కామారెడ్డి బీసీ డెకరేషన్ కోసం ఆమరణ దీక్ష చేపట్టనున్నారు. అందుకోసం మేము సైతం ఆ యొక్క దీక్షలో పాల్గొనడానికి కదిలి వెళ్తామని తెలియజేశారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు పూర్తిగా న్యాయం జరిపించేలా పార్టీ కృషి చేస్తుందని తెలియజేశారు.అదేవిధంగా బీసీ మహిళలకు మా పార్టీలో ప్రత్యేక స్థానాన్ని కేటాయిస్తామని తెలియజేశారు.తెలంగాణ ఉద్యమం తరువాత రాబోయేది బీసీల ఉద్యమమేనని బహుజనుల నూతన జాతీయ పొలిటికల్ పార్టీ వ్యవస్థాపకులు, పార్టీ అధ్యక్షుడు అబ్బ గోని అశోక్ గౌడ్ తెలియజేశారు.

## మహిళా సమాఖ్య సమక్షంలో త్వరలో హోటల్ స్థాపన - డి ఆర్ పి రమేష్ కుమార్



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ ఆగష్టు 23 లోకంతీరుజిల్లాలోని సదాశివ నగర్ మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా నిరుపయోగంగా ఉన్న ఎస్సీ కార్పొరేషన్ యొక్క కాంప్లెక్స్ లో మహిళా సమైఖ్య ఆధ్వర్యంలో హోటల్ ను ఏర్పాటు చేస్తున్నామని డిఆర్ పి రమేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఏపిఎం రాజిరెడ్డి తో కలిసి పరిశీలించారు. అక్కడే ఉన్న ఉమ్మడి మండల మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రావు, స్థానిక సింగిల్ విండో చైర్మన్ కమలాకర్ రావు, మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకుడు కోతి లింగారెడ్డి, మండల బీసీ నాయకుడు కలాలి సాయ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఇటీవలే మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు జిల్లా అధికారులను కలిసినప్పుడు భవనం వృధాగా ఉందని దాన్ని వినియోగంలో తేవాలని కోరినట్లుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఏది ఏమైనా మండల ఐకెపి ద్వారా మహిళలకు వ్యాపారం ఏర్పాటు చేసుకునే వీలుగా భవనాన్ని ఎంపిక చేయడం పట్ల జిల్లా యంత్రాంగానికి ఐకెపి అధికారులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంఘం నాయకురాలు దోకురి శోభ, సీసీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద కస్తూరిబా పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్






కామారెడ్డి జిల్లా ఆగష్టు 23 లోకంతీరుబిచ్కుంద కేంద్రంలో కస్తూరిబా పాఠశాలలో జరిగిన అమ్మ ఆదర్శ పాఠశాల మరమత్తు పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. విద్యార్థులు తాగునీటి సౌకర్యాలతో ఏర్పాటు చేసిన కుళాయిలను పరిశీలించారు. వంటగది, విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికారాన్ని పరిశీలించారు. పాఠశాల పరిసరాలను సందర్శించి, పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి రెండు మొక్కలను దత్తత తీసుకొని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజు, డిపిఓ శ్రీనివాసరావు, ఎంపీడీవో గోపాల్, ఎంపీవో అబ్బ గౌడ్, ప్రిన్సిపల్ రాగిణి, అధికారులు పాల్గొన్నారు.

## ఐ టి ఐ ని సందర్శించిన కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అగష్టు 23 లోకంతీరుజిల్లాలోని బిచ్కుంద మండల కేంద్రంలోని ఐటిఐ ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సందర్శించారు. ఐటిఐ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాల గురించి ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు. మొదటి సంవత్సరం ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అధ్యాపకులు అందరూ ఉన్నారా అని ఆరా తీశారు. రెండవ సంవత్సరం ఐటిఐ చదువుతున్న విద్యార్థులను భవిష్యత్తులో మీరు ఎలాంటి ఉద్యోగాలు చేస్తారని అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రిషన్, మెకానిక్ ఉద్యోగాలు చేస్తామని విద్యార్థులు పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ రంగంలో రెండేళ్లు చదివితే ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని సూచించారు.

## భాధితునికి ఎల్ ఓ సి అందజేత



బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 23 ( లోకంతీరు )మోర్తాడ్ మండలం పాలెం గ్రామానికి చెందిన ఎస్ .రాజన్న తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో చేరారు వైద్య ఖర్చులకు ఎక్కువ డబ్బు ఖర్చు అవుతుండడంతో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రెండు లక్షల రూపాయల (2,00,000) ఎల్ఓసి ని అందించడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## శుక్రవారం దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు





బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 23 (లోకంతీరు )వేల్పూర్ మండల కేంద్రంలోని శుక్రవారం దేవి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఆలయ పూజారి జంగమ గంగాధర్ తెలిపానారు.ఈ సందర్భంగా పూజారి జంగమ గంగాధర్ మాట్లాడుతూ, ఉదయం పల్లకి సేవ అనంతరం పంచామృత అభిషేకం భక్తులకు ప్రసాదు విత్తరణ అమ్మవారుకు గతవారం మెడలో వేసిన గాజులను మహిళలకు ఇవ్వడం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో యువకుడు మృతి



కామారెడ్డి జిల్లా రాజంపేట ఆగష్టు 23 లోకంతీరు రాజంపేట మండలం అన్నారం తండా గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో శుక్రవారం యువకుడు మృతి చెందారు. వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లగా పక్కన పొలం ఉన్న వారు అటవీ పందుల నిమిత్తం విద్యుత్తు అమర్చారు. అటుగా వెళ్లిన బాణోత్ తిరుపతి తండ్రి పిరియా వయస్సు 33 విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాజంపేట ఎస్సై పుష్ప రాజ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాజంపేట పోలీసులు తెలిపారు.

## వ్యవసాయ శాఖ సలహాదారులు కలిసిన మాజీ సర్పంచ్



కామారెడ్డి జిల్లా రామరెడ్డి ఆగష్టు 23 లోకంతీరుజిల్లాలోని రామరెడ్డి మండలం పోసానిపేట మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్ లో బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ని మర్యాపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా రైతుల రుణమాఫీ, రైతు పండించిన పంటలకు భీమా గురించి చర్చించారు. వెంటనే స్పందించి సి ఎం, వ్యవసాయ మంత్రి తో చర్చించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.


# సినిమా తీరు

# హను-మాన్ హీరో మిరాయ్




'హను-మాన్'తో పాన్ ఇండియా సక్సెస్ అందుకుని, సూపర్ హీరో క్రేజ్‌ని సొంతం చేసుకున్న యంగ్ హీరో తేజ సజ్జా మరో పాన్ ఇండియా మూవీ 'మిరాయ్' తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్-అడ్వెంచర్‌లో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తునారు. శుక్రవారం తేజ సజ్జా పుట్టినరోజు సందర్భంగా 'మిరాయ్' మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. పోస్టర్ విషయానికి వస్తే.. సినిమాలో తేజ సజ్జా పాత్రలోని కరేజియస్ స్పిరిట్‌ని హైలైట్ చేస్తూ పోస్టర్ అద్భుతంగా ప్రజెంట్ చేశారు. పోస్టర్‌లో తేజ సజ్జా మండుతున్న ఐరెన్ రాడ్‌ను పట్టుకుని పైకి చూస్తున్నట్లు టెర్రిఫిక్‌గా కనిపిస్తున్నారు. ప్రమాదకర పరిస్థితిలో చిక్కుకుపోయి నప్పటికీ ఇంటెన్స్‌గా వున్నారు. బ్యాక్ డ్రాప్‌లో వెనుక ఒక పురాతన దేవాలయం ఉంది. ఈ పోస్టర్ ప్రేక్షకులని ఆకర్షించడమే కాకుం డా.. సినిమాపై భారీగా అంచనాలను పెంచేస్తోంది. తేజ సజ్జా చాలా హార్డ్ వర్క్ చేసి సినిమా కోసం బెస్ట్ ఎఫర్ట్స్ పెడుతున్నారనేది ఈ బర్త్‌డే స్పెషల్ పోస్టర్‌లో స్పష్టంగా తెలుస్తోంది. న్యూ వరల్డ్‌ని క్రియేట్ చేయడంలో డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని నైపుణ్యం ఎలాంటిదో ఇప్పటికే ప్రేక్షకులకు తెలుసు. మరో అద్భుతాన్ని ఆయన సినిమాతో ప్రేక్షకులకు చూపించబోతున్నారని, అత్యున్నత స్థాయి ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమా టెక్నికల్‌గా టాప్ క్లాస్‌లో వుండబోతోందని మేకర్స్ చెబుతున్నారు. తేజ సజ్జ, మంచు మనోజ్ పాత్రలను పరిచయం చేసిన ఫస్ట్-లుక్ పోస్టర్లు, గ్లింప్స్‌లకు ట్రెమండస్ రెస్పాన్స్ రావడమే కాకుండా.. సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పాయి. ఈ కొత్త పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీతో పాటు డైలాగ్ రైటర్ మణిబాబు కరణంతో కలిసి స్క్రీన్‌ప్లే కూడా అందిస్తున్నారు. గౌరహరి సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీ నాగేంద్ర తంగాల ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్. ఈ సినిమాను 8 భాషల్లో 18 ఏప్రిల్, 2డి, 3డి వెర్షన్‌లలో విడుదల చేస్తామని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

## మోస్ట్ పాపులర్ నటుడిగా ప్రభాస్



ప్రస్తుతం ప్రభాస్ పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ స్టార్ హీరో మరో ఘనత దక్కించుకున్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ విడుదల చేసిన మోస్ట్ పాపులర్ హీరోల జాబితాలో మరోసారి టాప్‌లో నిలిచారు. తాజాగా ఆర్మాక్స్ జులై నెలకు సంబంధించి దేశవ్యాప్తంగా మోస్ట్ పాపులర్ స్టార్‌ల జాబితాను విడుదల చేసింది. ఇందులో ప్రభాస్ అగ్రస్థానంలో నిలిచారు. మే, జూన్ నెలల్లో టాప్ వన్‌లో ఉన్న ప్రభాస్.. జులైలోనూ అదే స్థానంలో ఉన్నారు. కల్కి విడుదల నేపథ్యంలో గత రెండు నెలలుగా ప్రభాస్ పేరు ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చిన సందర్భంగా పలు వీడియోలు ఎక్స్‌లో సందడిగా మారాయి. ఈ నేపథ్యంలో మూడోసారి కూడా ప్రభాస్ టాప్ వన్‌లోనే ఉన్నారు. ఆర్మాక్స్ జులై జాబితాలో విజయ్ రెండులో, షారుక్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నారు. ప్రభాస్ -నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన 'కల్కి' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారమవుతోంది.

## అందానికే మరో అందం....



## గేమ్ ఆఫ్ థ్రోన్స్‌ను మలయాళంలో చేస్తా.. నాని ఇంట్రెస్టింగ్ కామెంట్స్



నేచురల్ స్టార్ నాని ప్రేక్షకులను ఆకట్టుకునే కథలను ఎంచుకుంటూ లు చేస్తూ హిట్స్ కొడుతున్నాడు. రొటీన్ కథలు కాకుండా డిఫెరెంట్ స్టోరీస్‌తో ప్రేక్షకులను మెప్పిస్తున్నాడు నాని.నేచురల్ స్టార్ నాని అంటే మినిమమ్ గ్యారెంటీ ఉంటుంది. ఫ్యామిలీ ఆడియన్స్ కూడా ఎగబడి చూసే లు నాని లు. నాని వస్తుందంటే అందరి ఫ్యాన్స్ థియేటర్స్‌కు క్యూ కట్టాల్సిందే. ఇక ఇప్పుడు ఈ నేచురల్ స్టార్ సరిపోదా శనివారం అనే తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ త్వరలోనే విడుదల కానుంది. ఈ లో ప్రముఖ నటుడు, దర్శకుడు ఎస్జే సూర్య విలన్ గా నటిస్తున్నాడు. అలాగే నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా చేస్తోంది.ఇది కూడా :ఇదేం అరాచకం రా సామీ..! బాయ్ ఫ్రెండ్‌తో రొమాన్స్ చేస్తూ రచ్చ చేసిన బిగ్ బాస్ బ్యూటీఈ ప్రమోషన్స్ లో భాగంగా నాని పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నాని మాట్లాడుతూ.. ఆసక్తికర కామెంట్స్ చేశాడు. సరిపోదా శనివారం ను పాన్ ఇండియా మూవీగా రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో అన్ని భాషల్లోను ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా కేరళ వెళ్లిన నాని అక్కడ మీడియాతో మాట్లాడారు. ఈ ఇంటర్వ్యూలో నాని మాట్లాడుతూ.. సరిపోదా శనివారం గురించిన విషయాలను పంచు కున్నాడు.మిగతా ఇండస్ట్రీలతో పోల్చుకుంటే మలయాళంలో వెబ్ సిరీస్ లు తీయడం చాలా సులభం అని నాని అన్నారు. అలాగే మలయాళంలో ఏ నిర్మాత అయినా ప్రతిభ గల నటులను ఒక చోట చేర్చగలరు అని నాని అన్నారు. టాలీవుడ్ లో, కోలీవుడ్ లో స్టార్ యాక్టర్స్‌ను ఒక చోట చేర్చడం చాలా కష్టం అని నాని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక తాను మలయాళంలో ఎప్పుడైనా ఏదైనా నిర్మించే అవకాశం వస్తే.. తాను మొదట చేసేది హాలీవుడ్ సిరీస్ గేమ్ ఆఫ్ థ్రోన్స్ అని నాని చెప్పుకొ చ్చారు. అలాగే తనకు మలయాళ ఇండస్ట్రీ అంటే చాలా ఇష్టమని.. రీసెంట్ గా రిలీజ్ అయిన ఆవేశం, భీష్మ పర్వం, ప్రేమలు, ఆడుజీవితం ల్లో యాక్టర్స్ అద్భుతంగా నటించారు అని తెలిపారు నాని. ఇక నాని సరిపోదా శనివారం ఆగస్ట్ 29న థియేటర్లలో రిలీజ్ కానుంది.




## అతడు 'కోహినూర్ వజ్రం'.. జాగ్రత్తగా కాపాడుకోవాలి..!



ప్రపంచంలోని మేటి బౌలర్‌గా ఎదిగిన భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను దిగ్గజాలు కొనియాడడం విన్నాం. ఈతరంలో గొప్ప బౌలర్ అంటూ పలువురు లెజెండరీ క్రికెటర్లు కితాబులివ్వడం చూశాం. యార్కర్ కింగ్‌గా పేరొందిన బుమ్రాపై మాజీ ఆటగాడు దినేశ్ కార్తిక్ తాజాగా ప్రశంసలు కురిపించాడు.బుమ్రా ముఖ్యమైన మ్యాచ్‌లే ఆడడం గురించి స్పందించిన కార్తిక్.. 'బుమ్రా కోహినూర్ వజ్రం లాంటివాడు. అందుకని అతడిని మనం చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలి' అని అన్నాడు. 'బుమ్రా లాంటి ఫాస్ట్ బౌలర్ ఫిట్‌నెస్‌ను నిత్యం పర్యవేక్షించడం చాలా అవసరం. అంతేకాదు బుమ్రాపై పని ఒత్తిడి పడకుండా చూడాలి. అందుకని అతడిని ముఖ్యమైన మ్యాచ్‌లే ఆడించాలి.తద్వారా అతడిని సుదీర్ఘ కాలం క్రికెట్ ఆడేలా చూడాలి. ఎందుకంటే.. ఈ స్పీడ్‌స్టర్ ఏ ఫార్మాట్‌లో ఆడినా సరే.. దానిపై తన ముద్ర వేస్తాడు' అని కార్తిక్ తెలిపాడు.ఈ మధ్యే ముగిసిన టీ20 వరల్డ్ కప్‌లో బుమ్రా బౌలింగ్‌ను ఎంత పొగిడినా తక్కువే. లీగ్ దశలో.. ఫైనల్లో సంచలన ప్రదర్శన కనబరిచిన యార్కర్ కింగ్ టీమిండియా ట్రోఫీ కలను నిజం చేశాడు.వన్డే, టీ20, టెస్టు.. ఫార్మాట్ ఏదైనా సరే నిప్పులు చెరిగే 30 ఏండ్ల బుమ్రాను ఎదుర్కోవడం బ్యాటర్లకు శక్తికిమించిన పనే. ఇప్పటివరకూ 36టెస్టులే ఆడాడు. కానీ, తన సంచనల బౌలింగ్‌తో ప్రత్యర్థులను వణికిస్తూ 159 వికెట్లు పడగొట్టాడు.పొట్టి ప్రపంచ కప్ తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు సీనియర్లు విరాట్ కోహ్లీ, బుమ్రాలకు సెలెక్టర్లు విశ్రాంతినిచ్చిన విషయం తెలిసిందే. అనంతరం శ్రీలంక పర్యటనలో కోహ్లీ, రోహిత్‌లు వన్డే సిరీస్ ఆడినా బుమ్రాను మాత్రం పక్కనపెట్టేశారు. ఇక దేశవాళీ లీగ్ బుచ్చిబాబు టోర్నమెంట్‌లోనూ ఈ స్పీడ్‌గన్‌ను ఆడించడం లేదు. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్, అనంతరం ఆస్ట్రేలియా పర్యటన, ఇంగ్లండ్ టూర్ నేపథ్యంలో సెలెక్టర్లు బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని భావిస్తున్నారు.

## అంతర్జాతీయ క్రికెట్‌కు కేఎల్ రాహుల్ గుడ్ బై! సోషల్ మీడియాలో పోస్ట్ వైరల్.. అసలు ఏమైందంటే?



టీమిండియా స్టార్ వికెట్ కీపర్ అండ్ బ్యాటర్ కేఎల్ రాహుల్ చాలా కాలం తర్వాత మళ్లీ టీమ్ ఇండియాలో కనిపించాడు. 2024 ఐపీఎల్ సమయంలో గాయపడిన రాహుల్ కోలుకున్న తర్వాత శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో టీమిండియా తరఫున ఆడాడు.కానీ లంకతో జరిగిన సిరీస్‌లో రాహుల్ ప్రదర్శన అంతంత మాత్రమే. దీంతో మూడో వన్డే నుంచి రాహుల్‌ను జట్టు నుంచి తప్పించారు. లంకతో సిరీస్‌లో పేలవ ప్రదర్శన కనబరిచిన రాహుల్‌కు మళ్లీ భారత జట్టులో చోటు దక్కాలంటే చాలా కష్టపడాలంటున్నారు క్రికెట్ నిపుణులు. వీటన్నింటి మధ్య, ఐఒ రాహుల్ గురించి సోషల్ మీడియాలో ఒక పుకారు మొదలైంది. కేఎల్ రాహుల్ ఇన్ స్టా గ్రామ్ అకౌంట్ పేరుతో సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చక్కర్లు కొడుతోంది. ఈ పోస్ట్‌లో రాహుల్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినట్లు ఉంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో, 'చాలా ఆలోచించిన తర్వాత, ప్రొఫెషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాలని నిర్ణయించుకున్నాను. ఎన్నో ఏళ్లుగా క్రికెట్ నా జీవితంలో ముఖ్యమైన భాగమైనందున ఈ నిర్ణయం అంత సులభం కాదు. నా కెరీర్‌లో నాకు మద్దతుగా నిలిచిన నా కుటుంబం, స్నేహితులు, సహచరులు అభిమానులకు కృతజ్ఞతలు. మైదానంలోనూ, బయటా నేను పొందిన అనుభవాలు జ్ఞాపకాలు నిజంగా వెలకట్టలేనివి. నేను నా దేశానికి ప్రాతినిధ్యం వహించడం గర్వంగా భావిస్తున్నాను. చాలా మంది ప్రతిభావంతులైన దిగ్గజ క్రికెటర్లతో ఆడినందుకు సంతోషంగా ఉంది. ఈ అద్భుతమైన ప్రయాణంలో భాగమైనందుకు మీ అందరికీ ధన్యవాదాలు' అని ఈ పోస్ట్ లో రాసి ఉంది.నిజానికి కేఎల్ రాహుల్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ పోస్ట్‌ను షేర్ చేశాడు . 'ఇవాళ ఒక ప్రకటనతో వస్తున్నాను..వేచి ఉండండి' అని అందులో పేర్కొన్నాడు.

## ఆరోగ్యం కోసం మీరు వాడే మందులు నిషేధింపబడినవి కావచ్చు



జ్వరం మరియు జలుబులకు ఉపయోగించే యాంటీబయాటిక్స్, జుట్టు రాలడం, మల్టీవిటమిన్లు, పెయిన్‌కిల్లర్లు మరియు మరిన్నింటికి ప్రసిద్ధి చెందిన మందులతో సహా 156 కాక్‌టెయిల్ ఔషధాలను ప్రభుత్వం ఇటీవల నిషేధించింది. అవి ప్రజలకు చాలా ప్రమాదకరం. ఒకానొక సందర్భంలో ఇవి ప్రాణాలకు హాని కలిగిస్తాయని పేర్కొంది. ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్స్ అని పిలువబడే ఈ మందులు ఒకే మాత్రలో రెండు లేదా అంతకంటే ఎక్కువ క్రియాశీల ఫార్మాస్యూటికల్ పదార్థాలను మిళితం చేస్తాయి. ఇలాంటి మందులను "కాక్‌టెయిల్" డ్రగ్స్ అని కూడా అంటారు. ఇవి సౌలభ్యాన్ని అందించినప్పటికీ, అనేక ఈఆఅలు సురక్షితంగా లేదా పనికిరానివిగా పరిగణించబడ్డాయి. మీ మెడిసిన్ బాక్స్‌ను చెక్ చేసి అలాంటి మందులను మీరు తీసుకోవడం లేదని నిర్ధారించుకోండి మరియు మీరు నిషేధించబడిన మందులు తీసుకోవడం లేదని నిర్ధారించుకోవడానికి మీ వైద్యుడిని సంప్రదించడం చాలా అవసరం. మీకు వాటి వాడకం తప్పని సరి అయితే డాక్టర్ ను సంప్రదించి వాటికి ప్రత్యామ్నాయంగా తీసుకోవాల్సి ఉంటుంది. గుండెపోటు వంశపారంపర్యమా? తండ్రికి గుండె పోటు ఉంటే పిల్లలకు కూడా వస్తుందా డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940లోని సెక్షన్ 26 ఎ కింద ఈ మందుల తయారీ, విక్రయం మరియు పంపిణీని నిషేధిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, "ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం మరియు డిటిఎబి నియమించిన నిపుణుల కమిటీ పరిశీలించింది. పేర్కొన్న ఈఆఅలలో ఉన్న పదార్థాలకు చికిత్సాపరమైన సమర్థన లేదని రెండు సంస్థలు సిఫార్సు చేస్తున్నాయి." నేటి రాశిఫలం 22 ఆగస్ట్ 2024:ఈ రోజు కర్కాటక రాశికి శుభవార్తవకాశం, మిథున రాశి వారు కాస్త రిస్క్ చేస్తే భారీ లాభాలు పీరియడ్స్ లేదా హెవీ బ్లీడింగ్, సక్రమంగా లేని రుతుక్రమం టీనేజర్లలో అనీమియాకు కారణమవుతుందా? × ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్స్ అంటే ఏమిటి? -ఒకే మాత్రలో రెండు లేదా అంతకంటే ఎక్కువ క్రియాశీల పదార్థాలను మిళితం చేస్తాయి - ఉదాహరణలలో నొప్పి నివారణలు, మల్టీవిటమిన్లు, జుట్టు రాలడం నివారణలు మరియు మరిన్ని ఉన్నాయి - ఒకే మాత్ర లేదా మోతాదు రూపంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ క్రియాశీల పదార్థాలను మిళితం చేసే మందులు. - అవి చికిత్స నియమాలను సరళీకృతం చేయడానికి, సమ్మతిని మెరుగుపరచడానికి మరియు చికిత్సా ప్రభావాలను మెరుగుపరచడానికి రూపొందించబడ్డాయి. × 156 ఎఫ్‌డిసిలను ఎందుకు నిషేధించారు? మెగాస్టార్ చిరంజీవి ఫుడ్ హ్యాబిట్స్, డైట్ మరియు ఫిట్ నెస్ సీక్రెట్స్ - భద్రతా సమస్యలు: కొన్ని ఈఆఅలు ప్రతికూల పరస్పర చర్యలు, పెరిగిన విషపూరితం లేదా అనూహ్యమైన దుష్ప్రభావాలను కలిగి ఉన్నట్లు కనుగొనబడింది. - చికిత్సా సమర్థన లేకపోవడం: కొన్ని ఈఆఅలు ఎటువంటి అదనపు ప్రయోజనాలను అందించలేదు లేదా అనవసరంగా భావించబడ్డాయి. - రెగ్యులేటరీ సమస్యలు: కొంతమంది తయారీదారులు తగిన క్లినికల్ ట్రయల్స్ నిర్వహించడం వంటి నియంత్రణ అవసరాలను పాటించడంలో విఫలమయ్యారు. సాధారణ నిషేధిత మందులు: - నొప్పి నివారణ మందులు: - అసెక్లోఫెనాక్ + పారాసెటమాల్ (కాలేయం విషపూరిత ఆందోళనల కారణంగా నిషేధించబడింది) - ఇబుప్రోఫెన్ + పారాసెటమాల్ (కడుపు పూతల ప్రమాదం కారణంగా నిషేధించబడింది) - మల్టీవిటమిన్లు: - విటమిన్ ః1 + ః6 + ః12 (చికిత్సా సమర్థన లేకపోవడం వల్ల నిషేధించబడింది) - ఫోలిక్ యాసిడ్ + ఐరన్ + జింక్ (సంభావ్య పరస్పర చర్యలు మరియు విషపూరితం కారణంగా నిషేధించబడింది) - జుట్టు నష్టం నివారణలు: - (భద్రతా సమస్యలు మరియు సమర్థత డేటా లేకపోవడం వల్ల నిషేధించబడింది) ఇతర మందులు: - యాంటీబయాటిక్స్ (యాంటీబయాటిక్ నిరోధకత మరియు భద్రత గురించి ఆందోళనల కారణంగా నిషేధించబడింది) - యాంటిహిస్టామైన్లు (సంభావ్య పరస్పర చర్యలు మరియు విషపూరితం కారణంగా నిషేధించబడ్డాయి) × మీరు ఏమి చేయాలి? - నిషేధించబడిన మందుల కోసం మీ మెడిసిన్ బాక్స్‌ను తనిఖీ చేయండి మరియు మీ డాక్టర్ లేదా ఫార్మసిస్ట్‌ను సంప్రదించండి. - సురక్షితమైన మరియు ప్రభావవంతమైన ప్రత్యామ్నాయ మందులకు మారండి. - మందులను ఎన్నుకునేటప్పుడు భద్రత మరియు సమర్థతకు ప్రాధాన్యత ఇవ్వండి. × అతిక్రమిస్తే చర్యలు తప్పవు: - తయారీదారులు మార్కెట్ నుండి నిషేధించబడిన మందులను ఉపసంహరించుకోవాలి. - రెగ్యులేటరీ బాడీలు సమ్మతిని పర్యవేక్షిస్తాయి మరియు నిబంధనలు పాటించని తయారీదారులపై చర్యలు తీసుకుంటాయి. - రోగులు నిషేధం గురించి తెలుసుకోవాలి మరియు వారి భద్రతను నిర్ధారించడానికి చర్యలు తీసుకోవాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.